# నీ తలంపును క్రమ బద్ధం చేసికొనడం

"క్రమబద్ధంగా ఉంచుకొనడం" అంటే ఖచ్చితమైన క్రమమైన రూపంలో చెప్పడం లేక వ్యక్త పరచడమని భావం. నీవు ఏమి ఆలోచనచేస్తున్నావో దానిని వ్రాతరూపంలో పెట్టే పద్ధతే అది. నీ తలంపును క్రమబద్ధంగా చేసేవరకు, అది కేవలం కరుకైన (మోటైన) యోచన మాత్రమే, తరచుగా అది నిర్దిష్టమైన దిక్చూపులేకుండ ఉంటుంది. సమాచారం అందించడంలోని నీ విజయాన్ని నీ తలంపుతో నీవు ఏమి చేస్తావో అనేది నిర్ణయిస్తుంది.

వర్తమానాన్ని జతగా కూర్చడానికి నీవు పని చేసే సాధనం ఒక ప్రసంగపు తలంపే. ప్రతి మంచి సందేశమూ ఒక (యుక్తమైన) యోగ్యమైన ఆలోచనతో ఆరంభమౌతుంది. నీవు గొడ్డలిని కొన్నావని అనుకుందాం. అది కేవలం ఒక పరికరం మాత్రమే. తనంతట అదే ఏ శక్తీ కలిగియున్నది కాదు. దానికి నీవు చెల్లించిన ఖరీదుకు అది తగిందో కాదో దానిని నీవు ఉపయోగించేదానిపై ఆధారపడి యుంటుంది. దానిని నీవు పైన తగిలించి ఎన్నడూ వాడక పోయినట్లయితే, దాని విలువను ఎన్నడూ గుర్తించలేవు నీవు దాన్ని క్రిందికితీసి నీ ప్రయాసలో నిమఘ్నుడవైయున్నట్టయితే, నీవు ఒక పెద్ద చెట్టును కొట్టగలవు. ప్రయోజనమైన దాన్ని సాధించడానికి నీవు ఫోకస్ చేసిన దానిలో వ్యత్యాసముంది. ప్రతి మంచి తలంపుకు గమ్యం అవసరం.

## సాధారణమైన గమ్యములు

నీ వర్తమానంనుండి ఎలాటి ప్రతిఫలాన్ని నీవు ఎదురుచూస్తావు? నీ శ్రోతల యొద్దనుండి నీవేమి ఎదురు చూస్తున్నావో నీవు ఎరిగేవరకు, కోరిన ప్రతిఫలాన్ని నీవు సాధించగలిగిన వాడవు కావు. మన ఉద్దేశాలకొరకు, ఒక ప్రసంగం జరిగించగల నాల్గు లక్ష్య సాధనలను మనం చూద్దాం.

1. ఉపదేశించడానికి లేదా సమాచారమందించడానికి. ఈ విధమైన ప్రసంగంలో శ్రోతల పక్షంగా వెనువెంటనే, కన్పించే ఏ కార్యాన్ని నీవు ఎదురుచూడకపోవచ్చు. శ్రోతగా అతని

లేదా ఆమె యొక్క జీవితంలో దాన్ని వర్తింపజేసికొనే విధంగా సమాచారం చిత్రింపబడి యుండవచ్చు. ఈలాటి వర్తమానానికి క్రమేపి, దీర్ఘకాలపు ఫలితమే గాని వెనువెంటనే వచ్చేది ఉండదు.

2. పురికొల్పడానికి. పురికొల్పడానికి (పేరేపించడానికి) చిత్రించబడిన సందేశం వెంటనే ప్రతిఫలాన్ని ఎదురుచూస్తుంది. అది కేవలం సమాచారాన్ని అందించడం మాత్రమేగాక, తీర్మానంతోకూడిన విధానంలో శ్రోతలకు తలంపులను కలిగిస్తుంది. హెబ్రీ. 10:24లో మనం ఒకరినొకరం ఎలా పురికొల్పుకోవాలో తెలియజేస్తుంది. ఈలాటి సందేశంయొక్క ఉద్దేశం కార్యం జరిగించేలా రేకెత్తించడమే. Batsell Barrett Baxter యిలా అన్నాడు, “ఉజ్జీవింపబడ కున్నట్టయితే, బలమైన తీర్మానాలు సహితం దాటిపోతాయి గనుక, ఈలాటివి అవసరమే ఎందుకంటే నిన్నటి నిప్పురవ్వలు క్రొత్తమంటలుగా గాలికొట్టించకపోతే ఆరిపోతాయి.”[1]

3. ఒప్పించడానికి, ఒప్పింపజేయడానికి. ఈలాటి సందేశం యొక్క ఉద్దేశం శ్రోతను దేవుని వాక్యానికి లోబడేలా చేయడానికి. సువార్త సందేశాలన్నీ దాదాపుగా యిలాటివే. పాపం విషయమై ఒక వ్యక్తిని ఒప్పుకొనజేసి, క్రీస్తు యొక్క సువార్తకు లోబడేలా చేయడానికి అవి చిత్రింపబడ్డాయి, లేదా జీవితంలో జరుగుతున్న ఒక తప్పును దిద్దుకొనేలా చేయడానికి చేయబడ్డాయి. ఈ కొవకు చెందిన ప్రసంగాన్నే అపొ. 2లో పేతురు ప్రసంగించాడు, అపొ. 7లో స్తెఫను ప్రసంగించాడు. అందులో ఖండించడం, గద్దించడం చేర్చబడి యుంటాయి. 2 తిమోతి 4:2లో పౌలు యిలాటి పాఠాలను గూర్చి ప్రస్తావించాడు. ఇవి బోధించడం కష్టతరంగా ఉంటాయి, ఎందుకంటే, మార్పును అనేకులు ప్రతిఘటిస్తూ ఉంటారు. బాగా చేసినట్లయితే, ఎలాగైనా, ఈ సందేశాలు సాధారణంగా ప్రత్యక్షంగా కన్పించే ఫలితాలను తెస్తాయి.

4. ఆదరించడానికి లేక ప్రోత్సహించడానికి. కొన్నిసార్లు స్థానిక సంఘం కేవలం బలపరచబడవలసియుంటుంది. ప్రసంగించడంలోని ఉద్దేశాల్లో ఒకటి క్షేమాభివృద్ధి కలిగించడం లేక కట్టడం (ఎఫెసీ. 4:12-16). కష్ట సమయాలలో దేవుని ప్రజలకు లేవనెత్తే, విశ్వాసాన్ని నిర్మించే వర్తమానాలు అవసరం. కష్ట సమయాల్లో విశ్వాసాన్ని బలపరచడానికే పేతురు యొక్క రెండు పత్రికలు వ్రాయబడ్డాయి.

## నిర్దిష్టమైన తలంపులు

నీ మనస్సులో దాగిన నీ సొంత ఉద్దేశాలను నిర్వచించడానికిగాను, నీ తలంపులను మాటలలో పెట్టడానికి నిన్నునీవే క్రమశిక్షణ చేసికోవాలి. నీ తలంపులను నీవు వ్రాసేటప్పుడు, నీవు ఎంత మంచిగా దానిని ఆలోచన చేసియుంటావో నీవు నేర్చుకుంటావు. ఉదాహరణకు, ప్రభురాత్రి భోజనంపై సంఘానికి కొంత ఉపదేశం అవసరమని నీవు ఆలోచనచేసియుండవచ్చు. అది యోగ్యమైన ఆలోచనే, కాని అది బహు విశాలమైన సాధారణమైన తలంపు మాత్రమే. ప్రభురాత్రి భోజనంలో దేన్ని గూర్చి స్థానిక సంఘ సభ్యులు తెలిసికొవలసిన అవసరముంది? ప్రభురాత్రిభోజనమును గూర్చిన ప్రతి విషయము వారు తెలిసికోనవలసియుంటే, ఆ వర్తమానాన్ని పరంపరలో విభాగింపవలసి యుంటుంది. వారు తెలిసికొవలసినదంతా కూడా ఒక్క పాఠంలో వారికి నీవు ఉపదేశింపలేవు. ఒక్కోసారి ఒక్కొక ప్రత్యేకమైన వర్తమానాన్ని తెలియజేయడం

యుక్తమై యుంటుంది.

## నిర్దిష్టమైన దిక్సూచులు

ఏదిశగా నీవు తీసికొని వెళ్లాలని నిర్ణయించు కొనాలంటే, ముందుగానే ఉపదేశింప గోరతావో, ప్రేరేపింపగోరతావో, ఒప్పింపగోరతావో, ప్రోత్సహింపగోరతావో నిర్ణయించు కోవాలి. ఒకవిధంగా యివన్నీ చేయవచ్చు, కాని నీ అంశాన్ని ఒక్క దానితో ముడిపెట్టికొని యుండడం బహు శ్రేష్ఠం. ఆ సమయానికనీ, స్థానిక సంఘానికిని తగినదై నీ అంశం ఉండునట్టు జాగ్రత్తపడు. అప్పుడు, నీ ఉద్దేశాన్ని నెరవేర్చుకోగలుగునట్టు నీకు చేతనైనన్ని మార్గాల్లో ఆలోచించి వ్రాయి. ఒక ప్రసంగంలో లేక పాఠంలో నిర్దిష్టమైన గురిని చేరడానికి నీవు యింకా నీ తలంపును క్రమపరచ ప్రయత్నిస్తున్నావన్నమాట. తేటైన గమ్యంలేని ప్రసంగం ఖచ్చితమైనదేదీ సాధించలేనిదై, ఒక యోచననుండి మరియొక యోచనకు క్రమంలేని మార్గంలో తిరుగుతూ ఉంటుంది.

ప్రభురాత్రి భోజనం మీద ఒక పాఠాన్ని పెంచడంలో, ఈ క్రింద చూపబడినట్టు ఒక జాబితాను నీవు తయారు చేసికోవచ్చు:

"సంఘము ఎక్కువ అర్థసహితంగా ప్రభురాత్రిభోజనంలో పాల్గొనేలా ...

... ఈ విధంగా నేను సహాయం చేయగలను.
... ద్రాక్షరసము, పులియనిరొట్టె వేటికి మారుగా నిలిచియున్నాయో వారికి ఉపదేశిస్తుంటాను.
... మన పాపములకొరకు మహా గొప్ప వెలను ప్రభువైన యేసు చెల్లించిన విధానాన్ని వివరించుతూ
... వారు పాలుపొందే సమయంలో చదువవలసిన లేఖన భాగాలను తెలియజేస్తూ.
... వారు ఏమి ఆలోచించవలసియుంటుందో దానిని గూర్చి ఒప్పించుతూ.
... ఏకాగ్రతను పెంచుకునేలా తమ కండ్లను వారు మూసికొనవలెనని సలహాయిస్తూ.
... మన పాపక్షమాపణ యొక్క ఉత్సవముగ దానిని జరిగించుచు.
... ఆ విందులో పాలుపొందడానికి వారానికొకసారి కూడుమని దేవుడు ఎందుకు కోరుతున్నాడో ఉపదేశించుతూ.
... దానివలన మనం పొందవలసిన మేళ్లతో వారిని పురికొల్పుతూ.
... పాలుపొంపులలో ఉన్న భావాన్ని వివరించుతూ.
... ప్రభురాత్రి భోజనం జ్ఞాపకం చేసేవాటన్నిటిని గూర్చి చదువుతూ"

ఈ దిశలన్నిటిని నీవు ఒక్క సారే తీసికొనలేవు. శ్రేష్ఠమైన విధంగా ఏ మార్గంలో నీ ఉద్దేశాన్ని సాధించగలవో లేక సంఘం యొక్క అవసరతను తీర్చగలవో ముందుగా నిర్ణయించుకొనడం ఉత్తమం. చెప్పాలంటే, అవన్నియు మేలైనవే! తగిన కాలంలో, వాటన్నిటిని తీసికోగలవు, కాని వాటినన్నిటిని ఒక్క ప్రసంగంలో చేర్చబడలేవు. పలు తలంపులను కలిపి సరిగా చెప్పలేక పోవడంకంటే, ఒక తలంపును సరిగా వివరించడం యుక్తమై యుంటుంది.

ప్రతి అవకాశాన్ని ఆలోచించాక, నీ గురిని చివరిగా రీఫైన్ చేసికొని దానికి నిర్దిష్టమైన దిక్కును యిలా చూపు: "అది పాపక్షమాపణ యొక్క ఉత్సవమని వివరించుతూ, ప్రభురాత్రి భోజనంలో అర్థసహితంగా పాలుపొందేలా సంఘాన్ని పురికొల్పడం నా గురియై యుంది"

అని దాన్ని తీర్చి దిద్దుతావ్. ఇప్పుడు నిర్దిష్టమైన దిక్కును చూపే ప్రత్యేకమైన ఉద్దేశముంది. ఇక్కడనుండి నీ సిద్ధపాటు చాల సులభమైయుంటుంది. నీ వెక్కడికి వెళ్లతావో నీకు తెలుసు ఆ మార్గాన్ని అనుసరించేలా నీ సిద్ధపాటును పరిమితి చేసికొనగలవు.

## ముగింపు

సిద్ధపాటులో ఉన్న తరువాత మెట్లగుండా నీ ఆలోచనలను పెంపొందించుకొనడానికి వెళ్లుతూ ఉండగా, నీ ఉద్దేశానికి నీవు నమ్మకంగా ఉండాలి. నీ ఉద్దేశాన్ని మార్చుకొనడానికో దిద్దుకొనడానికో నీవు నిర్ణయించుకున్నప్పటికీ, నీ చివరి గమ్యానికి నీవు నమ్మకంగా ఉండు. గీతలోనే నిలిచియుండు. పట్టాలు తప్పిన రైలుబండి ఎక్కడికీ వెళ్లలేదు.

నీ గురిని చేరడానికిగాను నీ పాఠాన్ని ఎలా పెంపొందిస్తావు? వచ్చే పాఠాల్లో, నీ గురియొద్దకు చేరడానికి నీ ఆలోచనలను ఎలా సేకరించి అమర్చుకోవాలి, నీ శ్రోతలను నీతో ఎలా తీసికొని వెళ్లాలి అనే విషయాలను నీవు నేర్చుకొంటావు.

---

సూచన

[1]Batsell Barrett Baxter, *Speaking for the Master* (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 56.